# అంగరంగ వైభవంగా శ్రీచౌడేశ్వరిదేవి రథోత్సవం



శ్రీచౌడేశ్వరిదేవి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



అన్నదానం నిర్వహిస్తున్న జనసేన నాయకులు

**లేపాక్షి, మార్చి 30 ప్రభాతవార్త**

ఉగాది పర్వదినం సందర్భంగా మండలంలోని చోళసముద్రం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరిదేవి బ్రహ్మరథోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తజన సందోహం నడుమ శ్రీచౌడేశ్వరిదేవికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథ సంప్రోక్షణ కార్యక్రమాన్ని వేదపండితులు నిర్వహించారు. అనంతరం శ్రీచౌడేశ్వరిదేవి ఉత్సవ విగ్రహాన్ని రథోత్సవం వరకు ఊరేగింపుగా భక్తులు తీసుకోవచ్చారు. అనంతరం శ్రీచౌడేశ్వరిదేవిని రథంపై వుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్రహ్మరథోత్సవం శ్రీచౌడేశ్వరిదేవి ఆలయం నుండి శ్రీఆంజనేయస్వామి ఆలయం వరకు సాగింది. అదేవిధంగా శ్రీఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి. శ్రీచౌడేశ్వరిదేవి బ్రహ్మ రథాన్ని శ్రీచౌడేశ్వరి ఆలయం వరకు వెనక్కు లాక్కు వచ్చారు. జనసేన మండల నాయకులు లోకేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు భద్రత ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్, వైకాపా సీనియర్ నాయకులు నారాయణస్వామి, గోపి, తెలుగుదేశంపార్టీ నాయకులు వెంకటేష్, జయచంద్ర, సిపిఐ నాయకులు శివప్ప, భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మ దేవత ఊరేగింపు



శ్రీముత్యాలమ్మ అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

**లేపాక్షి, మార్చి 30 ప్రభాతవార్త**

ఉగాది పండుగను పురస్కరించుకుని మండల కేంద్రమైన లేపాక్షిలో గొంగటిపల్లి శ్రీముత్యాలమ్మ దేవతను ఆదివారం ఊరేగించారు. ప్రతి ఏటా ఉగాది సందర్భంగా అమ్మవారిని ఊరేగించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం గొంగటిపల్లి శ్రీముత్యాలమ్మ దేవతను లేపాక్షి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి లేపాక్షి గ్రామానికి మోసుకు వచ్చారు. అనంతరం జమ్మి చెట్టు సమీపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించరు. ఈ సందర్భంగా రుక్మిణీ, శ్రీనివాస్ యలహంక వాస్తవ్యులు మనోహర్, బృంద పేర్ల మీదుగా గొంగటిపల్లి శ్రీముత్యాలమ్మకు రెండు వెండి గొడుగులు, నాలుగు కన్నులు, రెండు నామాలు వితరణ గావించారు. అనంతరం ఊరు వాకిలిలో గ్రామ మహిళలు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజా వీధి గుండా లేపాక్షి దుర్గాదేవి అలయానికి తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు అనంతరం కూరాకులపేట కు అమ్మవారికి తీసుకు వచ్చారు. అక్కడినుండి పాత లేపాక్షి, వీవర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రీమియర్ లీగ్ క్రికెట్‌ను ప్రారంభించిన జడ్పిటిసి



ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభిస్తున్న జడ్పిటిసి

**అగళి, మార్చి 30 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అగళి ఉన్నత పాఠశాల ఆట స్థలంలో అగళి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీని జడ్పిటిసి ఉమేష్ ఉగాది రోజు ప్రారంభించారు. గత 20 రోజుల క్రితం అనివార్య కారణాల వల్ల ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ నిలిచిపోయింది. ఆ టోర్నీని జడ్పిటిసి ఉమేష్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి క్రికెట్ పోటీలు సోదర బావాన్ని పెంచాలని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, క్రీడాకారులను ఉద్దేశించి అన్నారు.

## జింకను రక్షించిన అటవీశాఖ అధికారులు

- 24 గంటలు జింక బావిలోనే



జింకను రక్షించి నీటిని తాపుతున్న అటవిశాఖ అధికారులు

**అగళి, మార్చి 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కసాపురం సమీపంలో పాడుబడిన బావిలోకి ప్రమాద వశాత్తు జింక కాలు జారి బావిలో పడిపోయింది. 24 గంటల పాటు ఆ బావిలోనే జింక ఉండిపోయింది. ఈ విషయాన్ని అగళికి చెందిన నాగేష్ ఆచార్ విషయం తెలుసుకుని, ఈ విషయాన్ని అటవి శాఖ అధికారులకు తెలియజేయడంతో అటవి శాఖ అధికారి సంజీవరాయుడు, సిబ్బంది, పండుగ రోజు అని చూడకుండా ఆ స్థలానికి చేరుకుని అష్టకష్టాలు పడి బావిలో పడిన జింకను పైకి తీసి రక్షించారు. అప్పటికే ప్రాణం పోయిందనుకున్నారు కానీ బ్రతికే ఉంది, వెంటనే దానికి నీటిని తాపి మామూలుగా పొలాల్లోకి వదిలి పెట్టడంతో హుషారుగా జింక ఎగిరి గంతులేస్తూ వెళ్లిపోయింది. జింక పడిన బావిలో ఒక్క నీటి చుక్క లేదు, అలాగే 24 గంటలు ఏమీ లేక జింక కాలం వెల్లదీసింది. ఏదైతేనేమి జింను రక్షించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## అక్కమ్మ వారి జాతర



అక్కమ్మ వారి దేవస్థానం

**కళ్యాణదుర్గం రూరల్ మార్చ్ 30 ప్రభాతవార్త**

పట్టణంలో సోమవారం రోజున అక్కమ్మ దేవి జాతర శుభ సందర్భంగా కళ్యాణదుర్గంలో ఎన్నడూ లేని విధంగా శాస్త్రోత్తంగా అక్కమ్మ జాతర మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రోజున ఉదయం 04.45 నిమిషాలకు దేవాలయంలో గోపూజ, స్వస్తి పుణ్యాహవాచనం, అక్కమ్మ దేవతలకు మరియు ఈశ్వరుడికి రుద్రాభిషేకం విశేషా అలంకరణ అనంతరం 07 గంటలకు శాసనసభ్యులు అమిలీనేని సురేంద్రబాబు పట్టు వస్త్రాలు సమర్పణ మంత్రపుష్పం మహా మంగళహారతి జరుగును కావున మన దేవాలయ కమిటీ సభ్యులు దేవాలయం వద్దకు 04.45 నిమిషాలకు విచ్చేసి పూజా కార్యక్రమం లో పాల్గొనాలి కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలకు విజ్ఞప్తి.

## అగళి ప్రీమియర్ లీగ్ విజేత రావుడి



బహు మతులను ప్రధానం చేస్తున్న జడ్పిటిసి ఎస్ఐ

**అగళి, మార్చి 30 ప్రభాతవార్త**

అగళి ప్రీమియర్ లీగ్ టెన్నిస్‌బాల్ క్రికెట్‌టోర్నీలో విజేత జట్టుగా రావుడి నిలిచింది. ద్వితీయ స్థానం హుల్లెకెర జట్టు కైవసం చేసుకోగా తృతీయ స్థానాన్ని రామాపురం జట్టు కైవసం చేసుకుంది. మొదటి బహుమతి 30వేలను నియోజకవర్గం గ్రీన్‌భారత్ అధ్యక్షులు కోడిపల్లి కామరాజు 30వేల రివార్డును ప్రధానం చేయగా, ద్వితీయ బహుమతిని జడ్పిటిసి ఉమేష్ 15వేల రివార్డును, తృతీయ బహుమతి రామాపురానికి చెందిన గిరి రూ.10వేలను ప్రధానం చేసినట్లు జడ్పిటిసి ఉమేష్ తెలిపారు. విజేత జట్లకు అవార్డులతోపాటు రివార్డులు, మెమెంటోలను జడ్పిటిసి ఉమేష్, గ్రీన్‌భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు కామరాజు, ఎస్ఐ వీరేష్, తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి జయప్పలు ప్రధానం చేశారు. గెలుపుఓటములను సమానంగా స్వీకరించాలని ఇలాంటి క్రీడలు సోదర భావానికి, స్నేహానికి దోహదం చేస్తాయని, మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, ఇలాంటి క్రీడల్లో క్రీడాకారులు విరివిగా పాల్గొనాలని ఎస్ఐ వీరేష్ అన్నారు. బహుమతుల ప్రధానంలో ఎంపిటిసి రంగమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు పుట్ట, కరియన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

- పడమటి వీరన్న స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తజనం.



భక్తులకు దర్శనమిస్తున్న పడమటి వీరన్న స్వామి

**తాడిమర్రి మార్చి 30 (ప్రభాతవార్త)**

మండలంలో ఆదివారం తెలుగువారి పర్వదినమైన ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న దేవాలయాలలో భక్తులు విశేష పూజలు అభిషేకాలు నిర్వహించి వేడుకలను జరుపుకున్నారు. మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామ సమీపంలో వెలసిన పశు బాంధవుడు పడమటి వీరన్న స్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులు పోటెత్తారు. రైతులు పడమట వీరన్న స్వామివారికి మొక్కుకుంటే పశువులకు కీడు జరగదు అన్నది ప్రజల అత్యంత విశ్వాసం ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినానికి ముందు రోజు నుంచి దర్శనానికి భక్తులు తాడిమర్రి మండలం నుంచే కాక ముదిగుబ్బ బత్తలపల్లి నార్పల ధర్మవరం అనంతపురం నుంచి వేలాదిగా స్వామి వారి దర్శనానికి భక్తులతో పాటు ఎడ్లబండ్లు , ట్రాక్టర్లు, పశువులు, గొర్రెలు స్వామి వారి చుట్టూ ప్రదక్షిణలు చేసి పప్పులు బియ్యం బెల్లం సమర్పించి భక్తులు మోక్కులు తీర్చుకున్నారు.



మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

## జాతీయ సీనియర్ హాకీ పోటీలకు ధర్మవరం క్రీడాకారుల ఎంపిక...!



సీనియర్ హాకీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

**ధర్మవరం,మార్చి 30(ప్రభాతవార్త)**

జాతీయ సీనియర్ హాకీ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు ఎంపికైనట్టు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రసిడెంట్ బంధనాథం సూర్యప్రకాష్ తెలిపారు. ఈనెల 15న గుంటూరులో జరిగిన 15వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ పోటీలలో. సత్యసాయిజిల్లా జట్టు ప్రతిభ కనబరచి రెండవ స్థానం సాదించింది. అందులో ప్రతిభ కనబరచిన ధర్మవరం క్రీడాకారులు ప్రశాంత్, లోకేష్ లు రాష్ట్ర జట్టులో స్థానం సాదించారన్నారు ఎంపికైన ఈ ఇద్దరు క్రీడాకారులు ఏప్రిల్ 4వతేదీ నుంచి 15వతేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఝాన్సీ నగరంలో జరిగే 15వ పురుషుల జాతీయ సీనియర్ హాకీ పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను ఆదివారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రసిడెంట్ బంధనాథం సూర్యప్రకాష్ హాకీ అసోషియేషన్ సత్యసాయిజిల్లా గౌరవాధ్యక్షులు బండివేణుగోపాల్, పల్లెంవేణుగోపాల్, జిల్లా అధ్యక్షుడు బీవీ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ఉడుముల రామచంద్ర, గౌరీప్రసాద్, ఊకారాఘవేంద్ర, మహమ్మద్ అస్లాం. కోశాధికారి అంజన్న, జాయింట్ సెక్రటరీ అరవిందగౌడ్, చంద్రశేఖర్, డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్, అమునుద్దీన్, కిరణ్ అభినందించారు.

## బుష్‌కట్టర్ వ్యవసాయ పనిముట్లు చోరీ

**అగళి, మార్చి 30 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అగళికి చెందిన సుబ్రహ్మణ్య శాస్త్రి పొలం వద్ద గదిలో వ్యవసాయ పనిముట్లతోపాటు గడ్డిని కోసే బుష్‌కట్టర్‌ను అందులో ఉంచారు. ఈ ఇనుప వాకిలి, దానికి తాళం వేశారు. దొంగలు తాళం పగలగొట్టి, ఇనుప వాకిళ్లను ధ్వంసం చేసి ఆ గదిలో ఉన్న బుష్‌కట్టర్‌తోపాటు, ఇతర వ్యవసాయ పనిముట్లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 50వేల రూపాయల విలువ చేసే పనిముట్లను దొంగిలించారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు.

# మండలంలో ఘనంగా ఉగాది వేడుకలు







వివిధ దేవాలయాల్లో పూజలందుకుంటున్న మూలవిరాట్‌లు

**బత్తలపల్లి, మార్చి 30 ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాలలో ఉగాది పర్వదినాన్ని ఆదివారం మండల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. తమ ఇళ్లకు మామిడి తోరణాలు కట్టి, పచ్చడి చేసుకొని కుటుంబసభ్యులతో ఆనందోత్సవాలు జరుపుకున్నారు. అనంతరం ఆయా గ్రామాలలోని దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని. శ్రీలలితా త్రిపుర సుందరీ సమేత శ్రీఓంకారేశ్వర స్వామి ఆలయంలోని ఓంకారేశ్వరునికీ, కొల్లాపురమ్మ, బళ్లారి దుర్గమ్మ, అంకాలమ్మ, గంగమ్మ ఆలయాల్లోనూ, పోట్లమర్రిలోని మల్లేశ్వరాలయం. ఆంజనేయస్వామి. నలలమ్మ ఆలయాలు, ముష్టూరులోని ఆంజనేయస్వామి. శివాలయాలు, గంటాపురంలో గురజాల అప్పస్వామి, మాల్యవంతం, రామాపురం వీరనారాయణస్వామి దేవాలయల్లో, డి.చెర్లోపల్లిలోని సిద్దేశ్వరాలయం, దంపెట్ల చెన్నకేశవాలయం. సంఘమేశ్వర క్షేత్రం, కాటికోటేశ్వరక్షేత్రాలతో పాటు వివిధ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొత్త దుస్తులు ధరించి, స్వీట్లు భుజించి పండుగను వైభవంగా జరుపుకున్నారు. పరమటి వీరన్న స్వామికి తమ వాహనాలను, ఎద్దుల బండ్లను ప్రత్యేకంగా అలంకరించి ఆలయం వద్ద ప్రదక్షణలు చేశారు.

## మేడాపురంలో వైభవంగా లక్ష్మీనారసింహుడి ఉత్సవాలు..!




ప్రత్యేక అలంకరణలో స్వామివారు, స్వామివారిని ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

**ధర్మవరం(చెన్నేకొత్తపల్లి)మార్చి30(ప్రభాతవార్త)**

శ్రీ సత్య సాయి జిల్లా మేడాపురం గ్రామంలో లక్ష్మీనారసింహుడి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ప్రతి ఏటా ఉగాది పండుగను పురష్కరించుకుని మేడాపురం గ్రామంలో నాలుగురోజుల పాటు ఉత్సవాలు నిర్వహించడం పరిపాటిగా కొనసాగుతోంది. అనాదిగా వస్తున్న ఈ ఉత్సవాలలో భాగంగా ఆదివారం తెల్లవారుజామున జలిది కడవ తరలింపుతో ప్రారంభమయ్యే నారసింహుడి ఉత్సవాలు పులకాపం, ఊరేగింపు ఉత్సవం, పంజుసేవ కార్యక్రమాలు మొదటిరోజు ఎంతో ప్రతిష్టగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలో ఊరేగించారు. భక్తుల నారసింహుడి గోవిందల నామస్మరణతో మేడాపురం వీధులన్నీ మారుమ్రోగాయి. స్థానికులే కాకుండా చుట్టు గ్రామల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా ఆలయం చుట్టు పలహారపు బండ్లనుతిప్పడంతో పాటు పళ్ళు, ఫలహార, ప్రసాదాలు పంచి తమ మొక్కులు తీర్చుకున్నారు భక్తులు.. సాయంత్రం స్వామివారి పంజుసేవకు భక్తులు భారీగా తరలివచ్చారు. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలైన తెలంగాణలోని హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల నుండే కాకుండా, తమిళనాడులోని చెన్నై, కర్నాటక ప్రాంతం నలుమూలల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. గత ఏడాది కంటే ఈ ఏడాది భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ఉత్సవాలను తిలంక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కల్పించకుండా గ్రామస్తులు కుల మతాలకతీతంగా ఏర్పాట్లు చేయడమే కాకుండా పోలీసుల సహకారంతో ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. తిరిగి సోమవారం మారుపూజ, నరసింహస్వామి పరుస తదితర కార్యక్రమాలు జరుగుతాయని మేడాపురం గ్రామస్తులు తెలిపారు.

## జోరుగా పందాలు



జ్వాలాపురంలో టెంకాయ విసురుతూ సరదాగా పందాలు ఆడుతున్న గ్రామస్తులు

**బత్తలపల్లి, మార్చి 30 ప్రభాతవార్త**

ఉగాది పండుగను పురష్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాలలో జోరుగా పందాలు. నిర్వహించుకున్నారు. ఆదివారం తెల్లవారుజామునసే నిద్రలేచి పిండి వంటలను సిద్ధం చేశారు. అనంతరం పూజా కార్యక్రమాలను నిర్వహించి, కుటుంబ సభ్యులతో విందు ఆరగించి పండుగను జరుపుకున్నారు.. అనంతరం వివిధ దేవాలయాలకు వెళ్లి నారికేశాలను సమర్పించుకున్నారు. పనులు త్వరగానే ముగియడంతో పురుషులు పందాలు నిర్వహించుకున్నారు. వివిధ గ్రామాలలో నారికేళాలను, చీనీ పండులను విసురుతూ పందాలు చేపట్టారు. మరికొందరు సరివేసి అంటూ, మరికొందరు డవ్వాటా ఆడుతూ పందాలు కాశారు. పండుగ సంబరాలు కావడంతో పోలీసులు కూడా చూసిచూడనట్లు వ్యవహరించారు. మండలంలోని అన్ని గ్రామాలలో పందాలు జోరుగా సాగాయి.

## లక్ష్మీనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు

**డి.హీరేహాళ్, మార్చి 30 ప్రభాతవార్త**



లక్ష్మీ నారాయణస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆలయ కమిటి సభ్యులు

రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, ఆలయ కమిటి గౌరవాధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, ఆలయ కమిటి అధ్యక్షులు గెల్లీ రామరాజు, ఆలయ కమిటి సభ్యులతో కలిసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆదివారం విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పర్వదినమున పురస్కరించుకొని హిందూ సాంప్రదాయ బద్ధంగా రాయదుర్గం పట్టణం లక్ష్మీ బజార్లో ఉన్న లక్ష్మినారాయణ దేవాలయంలో కమిటి సభ్యులు గెల్లివాసు, రాజశేఖర్‌రెడ్డి తదితరులతో కలిసి పండితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చదివించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజల అనంతరం మహిళా భక్తులు సహస్రనామాలు, పారాయణాలు చదివి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. హిందూ సాంప్రదాయం ప్రకారం కొత్త సంవత్సర ఉగాది సందర్భంగా పండితుల ద్వారా విశ్వావసు నామ సంవత్సరం స్థితిగతులు, వర్షాలు, పంటలు తదితర అంశాలపై తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, మహిళా భక్తులతో పాటు లక్ష్మినారాయణ హమాలి యూనియన్ సంఘం సభ్యులు నాగరాజు, బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు



యువకుడు గాయపడిన దృశ్యం

**గుత్తి, మార్చి 30 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలో ఆదివారం జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇరువురు గాయపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ఎంఎస్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఆవులు ఢీ కొనడంతో బైక్‌పై వెళ్తున్న ఆఫీజ్‌బాషా అనే వ్యక్తి గాయాలు పాలు కాగా అతన్ని స్థానికంగా చికిత్స అనంతరం జిల్లా కేంద్రం తరలించారు. మరొక సంఘటనలో రైలు ఢీ కొని సూర్య అనే యువకుడు గాయపడ్డాడు. బాచుపల్లి గ్రామానికి చెందిన ఇతడు తలకు హెడ్ ఫోన్స్ పెట్టుకొని ట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీ కొంది. ఇతన్ని స్థానికంగా చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి తరలించారు.

## నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం



రైతును పరామర్శిస్తున్న టిడిపీ నేత ధర్మ తేజ

**కంబదూరు ,మార్చి 30, ప్రభాతవార్త**

కంబదూరు మండలం గూళ్యం గ్రామానికి చెందిన వెంకటేష్ అనే రైతుకు సంబంధించిన మామిడి తోట శనివారం అగ్నికి ఆహుతి అయింది. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతోనే ఇలా జరిగిందని సుమారు 20 ఎకరాల్లో ఉన్న మామిడి చెట్లు ,వీటితోపాటు డ్రిప్పులు, స్ప్రింక్లర్ పైపులు పూర్తిగా కాలిపోయినట్లు బాధిత రైతు సోషల్ మీడియాలో ఒక వీడియో పోస్ట్ చేశారు. లక్షల్లో నష్టపోయినట్లు రైతు బాధను వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న టిడిపి యువ నేత ధర్మ తేజ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు ఆదివారం ఘటన స్థలానికి వెళ్లి రైతును పరామర్శించారు. నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని రైతుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివన్న తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 2న నసనకోట ముత్యాలమ్మ ఆలయం వద్ద గదుల వేలం

**రామగిరి, మార్చి 30 ప్రభాతవార్త**

మండలంలో ప్రసిద్ధి చెందిన నసనకోట ముత్యాలమ్మ ఆలయం వద్ద ఉన్న గదులను బాడుగకు ఇచ్చుకునేందుకు మిశ్రమ బియ్యం, బేడలు, చీరలు పోగు చేసుకునే హక్కు కోసం వేలం పాటను ఏప్రిల్ 2వ తేదిన నిర్వహించనున్నట్లు ఈఓ బీఆర్ వెంకటేషులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 3వ తేది నుంచి 2026 ఏప్రిల్ 2వ తేది వరకు ఈ హక్కులు కల్గి ఉంటారన్నారు. ఏ బ్లాక్ గదులు 10 పెద్దవి, బి బ్లాక్ గదులు పెద్దవి 10, ఈ బ్లాక్ గదులు చిన్నవి 20, మిశ్రమ బియ్యం, బేడలు, చీరలు పోగు చేసుకునే హక్కుకు ప్రతి దానికి రూ.50వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ వేలం దేవాదాయ దర్మాదాయ శాఖ, అధికారుల ఉత్తర్వులకు లోబడి నిర్వహిస్తామన్నారు. వేలం పాట పాడిన వారు వేలం పాటలో సగం మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందన్నారు. మిగిలిన షరతులు, నిబంధనలు వేలం సమయంలో తెలియజేయడం జరుగుతుందన్నారు.

## వైభవంగా పాతపేట ఆంజనేయస్వామి ఉత్సవం

పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

**ఉరవకొండ, మార్చి 30 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని పాతపేటలో వెలసిన ఆంజనేయస్వామి వారి ఉత్సవం స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి ఆదివారం సాయంత్రం వైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరం ఉగాది పండుగ రోజున ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తిను ప్రత్యేకంగా వివిధ రకాల పూలతో అలంకరించిన ఉత్సవ రథంలో కొలువురు తీర్చిన అనంతరం వీధుల్లో రథం లాగగా భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అంతకు మునుపు ఆలయంలో అర్చకులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉమేష్ బాబు, సెక్రటరీ గుండార్పు వెంకటరమణ, సభ్యులు ప్యారం కేశవానంద, చినపూలు గోవిందు, త్రిలోకనాథ్, రవీంద్రనాథ్ భువనేశ్వర్ చౌదరి, ఆర్. భీమప్ప తదితరులు పాల్గొన్నారు.



పాత పేటలో ఆంజనేయ స్వామి ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# సుఖ సంతోషాలతో రంజాన్ పర్వదిన వేడుకలు జరుపుకోవాలి

పుట్టపర్తి, మార్చి 30, ప్రభాతవార్త


జిల్లా ఎస్పీ వి.రత్న

రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరీ, సోదరులందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ వీ.రత్న ఆకాంక్షించారు. ఈ మేరకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా ఎస్పీ ఓ ప్రకటన విడుదల చేశారు. అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని శ్, రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలు పాటిస్తూ ముస్లిం సోదరులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటుండడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈద్ ఉల్‌ఫితర్ పండుగను ప్రేమ, శాంతి, సౌహార్దంతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. పండుగ సందర్భంగా జిల్లాలోని మసీదులు, ఈద్గాల వద్ద పోలీస్ భద్రతా ఏర్పాట్లు పటిష్ఠంగా చేపట్టామని, ప్రజలు ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ ఈ సందర్భముగా తెలియజేశారు.

# జరుట్ల రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకునికి ఉగాది పురస్కారం


ఉగాది పురస్కారాన్ని అందుకొంటున్న జరుట్ల రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు మఠం నాగరాజుస్వామి

ఉరవకొండ, మార్చి 30 ప్రభాతవార్త

వజ్రకరూరు మండలం జరుట్ల రాంపురం గ్రామంలో వెలసిన దక్షిణ కాశీగా పిలువబడే జరుట్ల దుర్గా సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు మఠం నాగరాజుస్వామి ఉగాది పురస్కారం అందుకున్నారు. జిల్లా కేంద్రం అనంతరంలోని కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఆదివారం నిర్వహించిన ఉగాది వేడుకలు-2025 కార్యక్రమంలో అర్చకులు మఠం నాగరాజుస్వామిను కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్‌శర్మ, జిల్లా అధికారులు శాలువాకప్పి సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహిత మఠం నాగరాజుస్వామి మాట్లాడుతూ ఉగాది పురస్కారానికి ఎంపిక చేసిన దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో ఎ.మలోల, దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ కె.ఆదిశేషునాయుడు ఇతర అధికారులతోపాటు అర్చకులు మఠం నాగరాజుస్వామి సతీమణి పుష్పావతి, కుమారులు బసవరాజు, రాజేష్, కుమార్తెలు రమాదేవి, రాజేశ్వరి, పలువురు పురోహితులు, జంగమ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీనరసింహస్వామి ఉత్సవం


ఉత్సవంలో పాల్గొన్న గ్రామ పెద్దలు

ఉరవకొండ, మార్చి 30 ప్రభాతవార్త



మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని ఛత్రశుద్ధ పాడ్యమి ఆదివారం రాత్రి గ్రామంలోని కొండపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఉత్సవం వైభవంగా జరిగింది. గ్రామ పెద్దలు కొర్రపాటి మల్లికార్జున, బోధపాటి గోవిందప్ప ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవ మూర్తులను ఎద్దులు బండిపై కొలువు దీర్చి మేళ తాళాల నడుమ గ్రామంలో ఉత్సవం నిర్వహించారు. ఉత్సవంలో చెక్కభజన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దారి పొడవు పిల్లలు, పెద్దలు స్వామివారిని కీర్తిస్తూ చెక్కభజన నృత్యాలు చేశారు. ఈ ఉత్సవంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షటిల్ విజేతలకు బహుమతుల ప్రదానం


విజేతలకు కప్పులు అందజేసిన దృశ్యం

ఉరవకొండ, మార్చి 30 ప్రభాతవార్త

షటిల్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఉగాది పండుగను పురస్కరించుకొని పట్టణంలోని లయన్స్‌క్లబ్‌లో ఈనెల 23, 24 తేదీల్లో షటిల్ టోర్నమెంట్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆదివారం ఉగాది పండుగ రోజు లయన్స్‌క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో టోర్నమెంట్ విన్నర్స్‌గా నిలిచిన ఎం.రమేష్ బాబు, కె.వేణుగోపాల్ జట్టుకు, రన్నర్స్‌గా నిలిచిన నరేష్‌రెడ్డి, వై.ఎర్రిస్వామి జట్టుకు, 3వ స్థానంలో నిలిచిన శేఖర్, వేణుగోపాల్ జట్టుకు కప్పులు, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బహుమతుల దాతలు టి.గణేష్‌బాబు, సప్తగిరి మల్లికార్జున, చంద్రశేఖర్, లక్ష్మినారాయణతోపాటు లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ఎం.సి.జయకృష్ణ, రెడ్డిమాసి సత్యనారాయణ, కొమ్మసాని బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2 నుండి స్లాట్ బుకింగ్ విధానం

పుట్టపర్తి (కలెక్టరేట్) , మార్చి 30, ప్రభాతవార్త

ఏప్రిల్ 2వ తేదీ నుండి బుక్కపట్నం (ఆర్.ఓ) సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ విధానం ప్రారంభం కానున్నట్లు జిల్లా రిజిస్టరార్ తెలియజేశారు. ఇది ప్రజలకు వేచి ఉండే అవసరాన్ని తొలగించి, నమోదు ప్రక్రియను వేగవంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు అమలు చేయబడుతోంది. ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఈ విధానం అమల్లో ఉంటుంది. ఈ విధానం ద్వారా ప్రజలు ముందుగానే స్లాట్ బుక్ చేసుకుని, నిర్దిష్ట సమయానికి తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని, తద్వారా, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, కార్యాలయాల్లో పనితీరు మరింత సమర్థవంతంగా కొనసాగుతుందన్నారు. త్వరలోనే సత్యసాయి జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ఈ విధానం అమలు చేయబడనున్నట్లు తెలియజేశారు.

# అంజన్న బ్రహ్మోత్సవాలు చూసి తరిద్దాం


ప్రత్యేక అలంకరణలో పూజలు అందుకుంటున్న మురడి ఆంజినేయస్వామి, పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పండితులు.

డి.హీరేహాళ్, మార్చి 30 ప్రభాతవార్త

సాంప్రదాయబద్ధంగా మురడి ఆంజినేయస్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది విశ్వావసు నామ చైత్ర శుద్ద పాడ్యమి రోజు ప్రారంభమై చైత్ర శుద్ద నవమి రోజు ఉత్సవాలు ముగుస్తాయి. స్వామివారి ఉత్సవంలో భాగంగా ఆదివారం డి.హీరేహాళ్ మండలంలోని మురడి గ్రామంలోని ఆంజినేయస్వామి వారి దేవాలయంలో సుప్రభాత సేవతో ఉత్సవాలను ప్రధాన అర్చకులు రామాంజినేయులు, పవన్‌కుమార్‌లు, ఈఓ నరసింహారెడ్డి, ఎంపిటిసి గంగాధర, ఆలయ భక్త భజన మండలి ఆధ్వర్యంలో పూజలు చేపట్టారు. అర్చకులు వేకువ జామునే స్వామివారి మూలవిరాట్‌ను జలాభిషేకంతో శుద్ధిచేసి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, వెండి కవచ అలంకరణ, ఆకుపూజ, పుష్పాలంకరణ, మహానివేదన, మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం గావించారు. సాయంకాలం స్వామివారి ఆలయ ప్రాంగణలో తెలుగువారి తెలుగు దానాన్ని చాటే నూతన సంవత్సరం తెలుగు వారి సాంప్రదాయముకు నిండుతనాన్ని తెచ్చే ఉగాధిని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం చదివి ప్రజలకు భక్తులకు వినిపించి ప్రగతి, పంటలు స్వామివారికి పంచామృతాభిషేకం తదనంతరం విశ్వక్సేన ఆరాధన, ప్రధాన కల్సిస్థాపన, పంచాంగవ్య ప్రాశన, పరివారార్చన, మహానివేదన, మంత్రపుష్పం, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం గావించి రాత్రి స్వామివారి ముత్యాలపల్లకి గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది.

**స్వామివారి రథోత్సవం.** స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి రథోత్సవ వేడుకలు నిర్వహించేందుకు ఆలయ ఈఓ అర్చకులు, ఆలయ భక్తమండలి, గ్రామ పెద్దలతో కలిసి ఏర్పాట్లకు చర్యలు చేపట్టినట్లు ఆయన సూచించారు. రథోత్సవంకు ముందు ఫల పంచామృతాభిషేకం, తీర్థ ప్రసాద వినియోగంతో పాటు భక్తులకు అన్నసంతర్పణ, గంగాభవాని పూజ, ఈరగార్లపూజ, స్వామివారి రథంకు ప్రోక్షణ, రథాంగ హోమం, బలిహరణ పూజల అనంతరం భక్తుల కోలహాల మధ్య స్వామివారి రథోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈఓ తెలిపారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నట్లు వారు సూచించారు.

# పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై న్యాయ విచారణ జరిపించాలి

కణేకల్లు, మార్చి 30 ప్రభాతవార్త:


విలేఖర్లతో మాట్లాడుతున్న కణేక్లు చర్చి పాస్టర్ మత్తయి

క్రైస్తవ బోధకులు ప్రముఖ పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతి చెందిన విధానం అనుమానాస్పదంగా ఉందని కణేకల్లు క్రైస్తవ బోధకులు చర్చి పాస్టర్ మత్తయి అన్నారు. కణేకల్లు మండల కేంద్రంలోని చర్చిలో ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఈ సంఘటన కారణంగా న్యాయవిచారణ జరిపి ముద్దాయి లేవరో తేల్చాలని పాస్టర్ మత్తయి తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతిని నిరసిస్తూ వారు ఆదివారం విలేఖరుల సమావేశంలో పాస్టర్ ప్రవీణ మృతి పై కొద్ది నిమిషాలు ప్రగాఢమైన సంతపాన్ని తెలియజేశారు. తనకు శత్రువులు ఎవరూ లేరని, ఎవరో కావాలని దురుద్దేశంతో తనని పాస్టర్ను సమయం చూసి అతన్ని బయటకు బైకిమీద వెళుతుండగా మార్గమద్యంలో ప్రవీణ్ పగడాల ఉదయం రాజమండ్రి సమీపంలో బైక్‌పైన వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించారని ఒక ప్రకటనలో తెలిపారు. మరణించిన స్థలమున పరిశీలించగా అది ప్రమాదం కాదేమోనని అనుమానాస్పదం కలుగుతుందని ప్రముఖులు తెలిపారు. పాస్టర్ ధరించిన తలకు హెల్మెట్ ధరించిన తల పైన తీవ్రమైన గాయాలతో పాటు సంఘటన స్థలములు కర్రలు పడి ఉండటంతో పాస్టర్ మృతి చెందలేదని ఎవరో కొంతమంది అదే పనిగా కావాలని హత్య చేసినట్లు ఆ స్థలంలో పడివేశారని అనుమానం కలుగుతుందని స్థానికులు తెలిపారు. కావున ప్రవీణ్ పగడాల మృతిపై ప్రభుత్వం వారి దీనిపై విచారణ జరిపి అందుకు కారకులైన వారిని శిక్షించాలని కణేకల్లు చర్చి పాస్టర్ మత్తయి క్రైస్తవ బోధకులు తెలిపారు.

# పండగ పూట తాగునీటికి కటకట


విలేఖర్లతో మాట్లాడుతున్న కాలనీ మహిళలు

రాయదుర్గం, మార్చి 30 ప్రభాతవార్త:

పట్టణంలోని 14వ వార్డు, బైపాస్‌రోడ్డు ఏరియాల్లో తాగునీరు సక్రమంగా రాకపోవడంతో స్థానికులు పండగ పూట ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కోతిగుట్ట ఏరియాకు చెందిన పలువురు మహిళలు ఆదివారం విలేఖర్లతో మాట్లాడుతూ ఐదు, ఆరు రోజులకోసారి నీరు వస్తాయని, అది కూడా కొద్దిసేపు మాత్రమే వస్తాయన్నారు. దీని వల్ల ఎత్తు ప్రాంతాల వారికి నీరు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వస్తున్న నీరు కూడా రంగుమారి వస్తోందని, ఇవి తాగడానికి కూడా రావడం లేదని తెలిపారు. కావున మున్సిపల్ అధికారులు తాగునీటిని సక్రమంగా సరఫరా చేయాలని వారు విజ్ఞప్తిచేశారు. ఈ సమస్యను మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి దృష్టికి తీసుకోవడంతో ఆయన వెంటనే స్పందించి ఏఈ ప్రతాప్‌ను అక్కడికి పంపించి పరిశీలన చేయాలని సూచించారు. అనంతరం కాలనీ వాసులతో ఏఈ మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పంపింగ్ సమస్య వల్ల కాస్త ఆలస్యం జరిగిన విషయం వాస్తవమేనని, నీటి సమస్య తీర్చడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పీల్టరేషన్ వద్ద క్లోనిరేషన్ కొంచం ఎక్కువ కావడంతో ఇలాంటి నీరువచ్చాయని, ఇది ప్రమాదకరమేమి కాదన్నారు.

# లక్ష్మినరసింహస్వామి ఆలయ అర్చకులకు సత్కారం

-కొత్త బట్టలను అందించిన ఆలయ ఈవో సాకే రమేష్‌బాబు


అర్చకులను సత్కరించిన ఈవో సాకే రమేష్‌బాబు సిబ్బంది

ఉరవకొండ, మార్చి 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయ అర్చకులను విశ్వావసునామ తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఘనంగా సత్కరించారు. ఆలయ ఆవరణంలోని కళ్యాణ వేదిక సభా మండపంలో లక్ష్మినరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకనాథాచార్యులుతోపాటు ఉప ఆలయాల అర్చకులు మయూరం బాలాజీ, రామకృష్ణ, గుండూరావు, సత్యనారాయణలను షాలువాలుకప్పి పూలమాలలతో సత్కరించి హిందూ సాంప్రదాయం ప్రకారం వారికి కొత్త బట్టలు (పంచె, కండువాలు) అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కార్యాలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# కుక్కలకు కుటుంబ నియంత్రణ

అనంతపురం మార్చి 30 ప్రభాతవార్త


కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కమిషనర్ బాలస్వామి

ఆపరేషన్ వ్యాక్సినేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్న నగర కమిషనర్ బాలస్వామి పేర్కొన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం విద్యారణ్య నగర్, లక్ష్మీ నగర్, కొవ్వూరు నగర్ ప్రాంతాలలో ఉన్న వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ, వ్యాక్సినేషన్ చేయడం కొరకు కుక్కలను పట్టుకోవడం జరిగినది.గత బడ్జెట్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు కుక్కల ఆపరేషన్ వ్యాక్సినేషన్ పై ఇచ్చిన ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా నగరంలో కుక్కల కుటుంబ నియంత్రణ, వ్యాక్సినేషన్ చేయటానికి నీరుగంటి వీధి, వేణుగోపాల్ నగర్ , ఆజాద్ నగర్, విద్యారణ్య నగర్, కోవూరు నగర్, లక్ష్మీనగర్ తదితర ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్లు, స్థానిక ప్రజలతో,వార్డు శానిటేషన్ సెక్రటరీస్ సమక్షంలో కుక్కలను పట్టుకోవడం చేశారు. వాటి వివరాలను రోజువారి నమోదు చేసుకోవాలని సంబంధిత అధికారుల సంతకాలు తీసుకోవాలని, ఈ ప్రక్రియ చాలా పారదర్శకంగా జరగాలని కమిషనర్ , మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కు ప్రత్యేకంగా ఆదేశించడం జరిగినది.అంతేకాకుండా కుక్కలను ఏ బి సి సెంటర్ కు తీసుకొచ్చిన తర్వాత వాటికి సరైన ఆహారం, నీళ్లు అందించాలని, ఆపరేషన్ చేసిన తర్వాత ప్రతి కుక్కకు రిఫ్లెక్టివ్ క్యూఆర్ కోడ్ డాగ్ కాలర్స్ అమర్చి వాటిని ఏ వీధి నుంచి తీసుకొచ్చారు, ఆ వీధిలోనే వదిలేయడం జరుగుతుంది. కావున ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ కుక్క కు సంబంధించిన ఆపరేషన్,వ్యాక్సినేషన్ వివరాలు తెలుస్తాయి. ఆ కుక్క పొరపాటున ఎవరినైనా కరిచిన వాక్సినేషన్ పూర్తయినందువల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదు. కుక్కకు వేసిన ఈ రిఫ్లెక్టివ్ క్యూఆర్ కోడ్ డాగ్ కాలర్ వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని కమిషనర్ గారు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా అనంతపురం నగరపాలక సంస్థ ఎన్ని కుక్కలను ఆపరేషన్ చేసిన వివరాలు కూడా సులువుతరంగా తెలుసుకోవచ్చు అన్నారు. కుక్కలను పట్టినప్పుడు నుండి ఆపరేషన్, వ్యాక్సినేషన్ పూర్తయ్యేంతవరకు జరిగే ఈ ప్రక్రియ అంతా పారదర్శకంగా, జవాబుదారీ తనంగా ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు

# పరిటాల భరోసాతోనే పాపిరెడ్డిపల్లి లింగమయ్యపై దాడి

- అరాచకాలకు రామగిరి ఎస్ఐ సుధాకర్‌యాదవ్ ఏకపక్షంగా మద్దతిస్తున్నాడు
- మండలానికి ఒకడిని చంపితే కానీ వైఎస్సార్‌సీపీ వాళ్లకు భయం పుట్టదని ఇటీవల పాపిరెడ్డిపల్లి రమేష్ ఇంట్లో పరిటాల శ్రీరామ్ మాట్లాడాడు
- రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

అనంతపురం రూరల్, మార్చి 30 ప్రభాతవార్త



రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కురుబ లింగమయ్యపై దాడి వెనుక ఎంఎల్ఎ పరిటాల సునీత బంధువుల పాత్ర ఉందని రాప్తాడు మాజీ ఎంఎల్ఎ, వైసిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. పరిటాల సునీత చిన్నాన్న కుమారుడు రమేష్, ఆయన కుమారుడు ఆదర్శ్, నాయుడు, ఆదిత్య, సురేష్, నవకాంత్ వీళ్లందరూ కలిసి లింగమయ్యను రాడ్లపై దాడి చేశారు. ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా. పరిస్థితి విషమంగా ఉందని అక్కడి వైద్యులు చేతులెత్తేశారు. దీంతో అనంతపురంలో సవేరా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇటీవల పరిటాల శ్రీరామ్ పాపిరెడ్డిపల్లిలో రమేష్ ఇంట్లో కూర్చుని మండలానికి ఒకడిని చంపితే కానీ వైఎస్సార్‌సీపీ వాళ్లకు భయం పుట్టదని మాట్లాడాడు. అరాచకాలకు రామగిరి ఎస్ఐ సుధాకర్‌యాదవ్ ఏకపక్షంగా మద్దతు తెలుపుతున్నాడు. వీరు చేస్తున్న అరాచకాలన్నింటినీ ఆయన వెనుకేసుకురావడం, తాము ఏమి చేసినా చెల్లుబాటవుతుందనే ధైర్యంతో ఇంతటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు.


# మురడి ఆంజినేయస్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ కాలవ కుటుంబ సభ్యులు


స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ కుటుంబ సభ్యులు

డి.హీరేహాళ్, మార్చి 30 ప్రభాతవార్త:

డి.హీరేహాళ్ మండల పరిధిలోని మురడి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మురడి ఆంజినేయస్వామిని ఆదివారం ఉగాది పర్వదినాన ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే రాయదుర్గం పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామిని కూడా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు


ఉగాది సందర్భంగా గుత్తిలో కిక్కిరిసిన మార్కెట్లు

గుత్తి, మార్చి 30 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల్లో ఆదివారం శ్రీవిశ్వావసు నామ ఉగాది పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలు భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయాయి. శ్రీకన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ప్రధాన అర్చకులు వాసుదేవశర్మ పంచాంగ శ్రవణం గావించారు. ప్రజలు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు గావించారు. ఉగాది పండుగ సందర్భంగా పూజా మాసాగ్రి కొనుగోలు చేయడానికి వచ్చిన వారితో మార్కెట్లు కిక్కిరిసిపోయాయి.

# నేడు కమ్యూనిస్టు యోధుడు ఛాయాపురం రంగన్న 7వ వర్ధంతి

-పేద బడుగు, బలహీనవర్గాల పక్షాణ రాజీలేని పోరాటం చేసిన రంగన్న
-ఉరవకొండ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కీలకపాత్ర
-ఛాయాపురం గ్రామానికి 6 సార్లు సర్పంచుగా సేవలందించిన రంగన్న


ఛాయాపురం గ్రామంలోని రంగన్న స్మారక స్తూపంవద్ద కుటుంబ సభ్యులు, సన్నిహితులు


ఛాయాపురం రంగన్న (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, మార్చి 30 ప్రభాతవార్త

పేద బడుగు, బలహీనవర్గాల పక్షాణ పెత్తందారి వ్యవస్థపై పోరాడిన సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు తమ్మినేని (ఛాయాపురం) రంగన్న 7వ వర్ధంతి నేడు. ఆయన 2018 మార్చి 31వ తేదీన 89 సంవత్సరాల వయసులో ఆయన కన్నుమూశారు. 1948 నుండి 1985 వరకు ఉరవకొండ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారు. రాకెట్లకు చెందిన కమ్యూనిస్టు యోధులు, రైతు సంఘం నాయకులు వై.నారాయణరెడ్డి, ప్యాపిలి కోటిరెడ్డి, చాబాల బండయ్య మాస్టర్‌ల సమకాలికుడైన ఆయన సుదీర్ఘకాలం భారత కమ్యూనిస్టు పార్టీ తాలుకా కార్యదర్శిగా పనిచేశారు. కౌకుంట్ల భూపోరాటంలో చురుకైన పాత్ర పోషించి పార్టీలో తనదైన ముద్ర వేసుకొని పరిచయం అక్కర్లేని నాయకుడిగా ఎదిగారు. ఒకవైపు భూ పోరాటాలు నిర్వహిస్తూనే జిల్లా కరువు రూపుమాపడానికి తాగు, సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం జరిగిన ఐక్య ఉద్యమాల్లో భాగస్వాములయ్యారు. రంగన్న వజ్రకరూరు మండలంలోని ఛాయాపురం గ్రామానికి 6 సార్లు సర్పంచ్‌గా సేవలిందించడం విశేషంగా చెప్పాలి. రంగన్న వర్ధంతి, సంస్మరణ సభ సోమవారం (నేడు) ఉరవకొండ పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో నిర్వహించడానికి ఆ పార్టీ నాయకులు ఏర్పాట్లు చేశారు.

# ఫాస్టర్ పగడాల ప్రవీణ్‌కుమార్ మరణంపై సమగ్ర దర్యాప్తు జరపాలి

-క్రీస్ట్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్లతో శాంతి ర్యాలీ
-పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వినతిపత్రం అందించిన ఫాస్టర్లు, క్రైస్తవులు


క్యాండిల్లతో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, మార్చి 30 ప్రభాతవార్త


ఏఎస్ఐ స్టాన్లీ పాల్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం సమీపంలో ఈనెల 24వ తేదీన అర్ధరాత్రి అనుమానా స్పదంగా మరణించిన ఫాస్టర్ పగడాల ప్రవీణ్‌కుమార్ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఫాస్టర్లు, క్రైస్తవులు కోరారు. ఫాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మంఇంపై ఆదివారం రాత్రి క్రీస్ట్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ (సీసీడబ్ల్యూఏ, అన్ని సంఘాలు) ఆధ్వర్యంలో ఫాస్టర్లు, క్రైస్తవులు ఉరవకొండ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా క్యాండిల్లతో శాంతి ర్యాలీ నిర్వ హించారు. అనంతరం పోలీస్ స్టేషన్ చేరుకొని ఏఎస్ఐ స్టాన్లీ పాల్‌కు అసోసి యేషన్ బాధ్యులు వినతిపత్రం అందజేశారు. ఫాస్టర్ పడగాల ప్రవీణ్‌కుమార్ శరీరంపై గాయాలు ఉన్నందున ఆయన మరణం సహజ మరణం కాదని తెలు స్తోందని సమగ్ర దర్యాప్తు చేసి ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

# వైభవంగా చెరువుకట్ట సుంకులమ్మ దేవి ఉత్సవం


సుంకులమ్మ అమ్మవారి ఉత్సవం దృశ్యం

ఉరవకొండ, మార్చి 30 ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక జైనబ్బీదర్గా సమీపంలో వున్న చెరువుకట్టపై వెలసిన సుంకులమ్మదేవి ఉత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి ఆదివారం సాయంత్రం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వైభవంగా జరిగింది. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్ల బండిలో కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు. గ్రామ దేవతగా పిలువబడే అమ్మవారి ఉత్సవానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో హాజరు కావడం విశేషంగా చెప్పాలి.

# అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఉరవకొండ, మార్చి 30 ప్రభాతవార్త



పట్టణంలోని దుర్గాభవాని ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి ఆదివారం తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రాతః కాలంలో అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృత అభిషేకాలు అనంతరం విశేష పూజలు, అలంకరణ కార్యక్రమాలు కొనసాగాయి. భక్తులు అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించి ఒడి బియ్యం సమర్పించి మొక్కులు తీసుకున్నారు. అనంతపురానికి చెందిన భరద్వాజ గోత్రంకు చెందిన మోహన్‌రావు, ఛాయాదేవి కుటుంబ సభ్యులు అమ్మవారి మూలవిరాట్‌కు విశేషాలంకరణ చేయించడంతోపాటు ప్రసాద వితరణ చేశారని ఆలయ కమిటీ తెలిపింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకొని మంత్రముగ్ధులయ్యారు. ఆలయ కమిటీ భక్తులకు ఉగాది పచ్చడని పంచి పెట్టింది.

**CHANGE OF NAME**

**AIESHA POGAKULA** (OLD NAME)**W/O POGAKULA BABAJAN** H.NO.4-5-6, KHADIRI ROAD, GORANTLA-515231 SRI SATHYA SAI DISTRICT (A.P) CHANGING MY NAME FROM **AIESHA POGAKULA** (OLD NAME) TO **AISHA SHAIK** (NEW NAME) HENCE FORTH I AM BEING CALLED AS **AISHA SHAIK** FOR ALL PURPOSES.

04ATP30_04ATP30.qxd 30-03-2025 PM 10:34 Page 1



# ఎమ్మెల్యే పరిటాల సునీత పోరాటాలపై మరో పాట

## నల్గొండ గద్దర్ (నర్సన్న)తో పాడించిన అభిమాని సాయి చరణ్ - వెంకటాపురంలో సీడీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ - తెలంగాణ మాండలికంలో సునీత పోరాటాల మీద నడిచిన పాట పరిటాల కుటుంబంపై అభిమానంతో పాట చేశామన్న సాయి చరణ్

రామగిరి, మార్చి 30 ప్రభాతవార్త

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జీవిత సంఘటనలు, ఆమె చేసిన పోరాటాలు, రాజకీయ జీవితంపై మరో పాట రూపొందించారు. హైదరాబాద్‌లోని జీడిమెట్లకు చెందిన తాతినేని సాయి చరణ్(బాబీ) ఈ పాటకు రూపకల్పన చేశారు. మొత్తం తెలంగాణ మాండలికంలో ఉన్న ఈ పాటను ప్రముఖ గాయకుడు నల్గొండ గద్దర్ (నర్సన్న) పాడారు. పోరాటాల పొద్దువు నీవే.. అమ్మ సునీతమ్మ, పేద బిడ్డల తల్లివే సునీతమ్మ అంటూ ఈ పాట మొదలవుతుంది. ఈ పాటలో ఎమ్మెల్యే సునీత నిజ జీవితంలో ఎదుర్కొన్న కష్టాలు, పార్టీ కోసం చేసిన పోరాటాలు, ఆమె మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అందించిన సేవలు.. ఇలాంటి అనేక అంశాలతో పాటను తయా రు చేశారు. ఈ పాటకు సంబంధించిన సీడీని ఉగాది పండుగ సందర్భంగా రామగిరి మండలం వెంకటాపురంలో ఆవిష్కరించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజ కవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ చేతుల మీదుగా ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సాయిచరణ్ మాట్లాడుతూ..తాను మొదటి నుంచి పరిటాల అభిమానిగా ఉన్నానని.. ఆ కుటుంబంపై ఉన్న ప్రేమతోనే ఈ పాటను తయారు చేసినట్టు చెప్పారు. ప్రజల కోసం జీవితాల్ని త్యాగం చేసిన కుటుంబం పరిటాల వారిదని చరణ్ అన్నారు.



సిడిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# వ్యక్తిగత గొడవల్ని పార్టీలకు ఆపాదించవద్దు

## రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో జరిగిన సంఘటన అనుకోకుండా జరిగింది - గ్రామంలో ఎలాంటి ఫ్యాక్షన్, రాజకీయ గొడవలు లేవు - ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ప్రకటన

అనంతపురం, మార్చి 30 ప్రభాతవార్త బ్యూరో

రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామంలో జరిగిన సంఘటనకు రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. గ్రామంలో ఉగాది పండుగ నేపథ్యంలో కొందరు తమ పెద్దల సమాధుల వద్ద, దేవాల యం వద్ద పూజలు చేసి వస్తుండగా.. ఒక చిన్న సంఘటనతో ఈ గొడవ మొదలైందన్నారు. క్షణికావేశంలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారని అన్నారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి మరణించడం చాలా బాధాకరమని పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు. గ్రామాల్లో వ్యక్తిగత గొడవలతో జరిగిన సంఘటనలను కూడా వైసిపి నాయకులు పార్టీలకు, రాజకీయాలకు, కులాలకు ఆపాదిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటివరకు పాపిరెడ్డి పల్లి గ్రామంలో ఎలాంటి ఫ్యాక్షన్ గొడవలు లేవని వారు గుర్తు చేశారు. ఒక వ్యక్తి మరణాన్ని రాజకీయంగా వాడుకునేందుకు వైసిపి నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని... ఇలాంటి వాటిని ప్రజలు నమ్మవద్దన్నారు. పాపిరెడ్డి పల్లి గ్రామంలో జరిగిన సంఘటన పూర్తిగా వ్యక్తిగత కారణాల తోనేనని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఫ్యాక్షన్ గొడవలు, రాజకీయ గొడవలను తెలుగుదేశం పార్టీ మరీ ముఖ్యంగా పరిటాల కుటుంబం ప్రోత్సహించదని సునీత, శ్రీరామ్ అన్నారు.



ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

# ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

తాడిపత్రిటౌన్, మార్చి 30 ప్రభాతవార్త

శ్రీవిశ్వావసు నామ తెలుగుసంవత్సరం ఉగాది పండుగను పట్టణంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. తెలుగువారి తొలి పండుగ కావడంతో భక్తులు ఉదయమే తల స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలను ధరించి ఆల యాలకు చేరుకుని స్వామివారు. అమ్మవారిని దర్శించుకున్నారు. ఇందులో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరా మలింగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం స్వామివారికి అర్చకులు శంకర య్యశర్మ, గిరిశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పా లతో పాటు పట్టువస్త్రంతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనే యస్వామికి, నవగ్రహాలకు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్ శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని శ్రీచింతల వేంకట రమణస్వామి, శ్రీచౌడేశ్వరిదేవి ఆలయం, శ్రీగాయత్రిదేవి ఆలయం, శ్రీసుం కులమ్మ దేవాలయం, శ్రీపెద్దమ్మతల్లి ఆలయంతో పాటు తదితర ఆలయాల్లో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి.



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం

# 4నుండి రిజిస్ట్రేషన్‌కు స్లాట్ బుకింగ్ విధానం

## అనంతపురం జిల్లా రిజిస్టర్ భార్గవ్

అనంతపురం న్యూటౌన్, మార్చు 30 ప్రభాతవార్త

అనంతపురం (ఆర్.ఓ) రామ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంలో స్లాట్ బుకింగ్ విధానం ఏప్రిల్ 4 నుండి ప్రారంభం అవుతున్నట్లు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా రిజిస్టర్ భార్గవ్ ఆదివారం ఒక ప్రకట నలు తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానం ప్రజలకు వేచి ఉండే అవసరాన్ని తొలగించి, నమోదు ప్రక్రియను వేగవంతంగా, క్రమ బద్ధంగా నిర్వహించేందుకు అమలు చేయబడుతోందన్నారు. ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఈ విధానం అమల్లో ఉంటుందన్నారు ఈ విధానం ద్వారా ప్రజలు ముందుగానే స్లాట్ బుక్ చేసుకుని, నిర్దిష్ట సమయానికి తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చునన్నారు. తద్వారా, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, కార్యాలయాల్లో పనితీరు మరింత సమర్థవం తంగా కొనసాగుతుందన్నారు. త్వరలోనే అనంతపురం జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాల లో ఈ విధానం అమలు చేయబడనుందన్నారు.



అనంతపురం జిల్లా రిజిస్టర్ భార్గవ్

# సెలవు రోజు కూడా పన్నులు చెల్లించవచ్చు

## - మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ



: పన్ను చెల్లిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, మార్చి 30 ప్రభాతవార్త

తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలోని ఇంటిపన్ను, ఖాళీ స్థలం పన్ను, కొళాయి పన్ను బకాయిదారులు పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం రోజు కూడా పన్నులు చెల్లించవచ్చని మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ తెలిపారు. సోమవారం రంజాన్ పండుగ సెలవు రోజు వున్నప్పటికీ మార్చి 31 వరకే గడువు వుండటంతో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి పన్నులు వసూలు చేయడం జరుగుతోందన్నారు. ఆదివారం కమీషనర్ పట్టణంలోని పెద్ద మొత్తంలో బకాయి వున్న బకాయిదారుల ప్రాంతాల్లో పర్యటిస్తూ ఆయా పన్నుల వసూలు కార్యక్రమం నిర్వహించి మొండి బకాయిలను వసూలు చేశారు. ఇందులో భాగంగా జయనగర్‌కాలనీ, గురులాడ్జ్‌ల మొండి బకాయిలు దాదాపు 4.60 లక్షల రూపాయలు వసూలు చేశారు. బకాయి పన్నులు ఏక మొతంలో చెల్లించిన వారికి ప్రభుత్వం 50 శాతం వడ్డీ మినహాయింపు ఇచ్చిందని కావునా బకాయిదారులు సోమవారంలోపు పన్నులను చెల్లించి 50 శాతం వడ్డీ రాయితీని పొందాలని కమీషనర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి రవిబాబు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్, కార్యాలయం సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గొడవలకు దూరంగా ఉండండి

## - రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి




గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఐ శివ గంగాధర్ రెడ్డి

తాడిపత్రిటౌన్, మార్చి 30 ప్రభాతవార్త

గ్రామాల్లో గొడవలకు దూరంగా వుండాలని తాడిపత్రి రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండలంలోని చిన్నపొలమడలో గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఏవైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలా కాకుండా చిన్న సమస్యలకు గొడవలు పడటం, ఘర్షణలకు దిగడం చేయరాదన్నారు. అందరూ కలిసి మెలిసి ప్రశాంతంగా జీవించాలన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే తమదైనశైలిలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుకి ఆర్థిక సాయం అందించిన దాసరి వెంకటరమణ



ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

శింగనమల, మార్చి 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో 3 రో జుల క్రితం గడ్డివాము, వేరు శనగపొట్టు అంటుకుని తీవ్రంగా నష్టపోయిన రైతు మంగళ వెంక టేశ్వర్లకు ఆదివారం నాగలగు డ్డం గ్రామం, వైఎస్ఆర్‌సిపి నా యకులు దాసరి వెంకట రమణ రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. గడ్డివామి అంటు కున్న సంఘ టన తెలిసిన వెంటనే చిన్న జలాలపురం గ్రామానికి వెళ్లి రైతు మంగళ వెంకటేశ్వర్లతో మాట్లాడుతూ..రైతు మంగళ వెంకటేశ్వర్లకు పశుల మేత ఒక ట్రాక్టర్ గడ్డి కూడా అదిస్తానని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్నా అతని కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. వేసవి కాలంలో రైతులు తమ పొలాల వద్ద పశువుల మేత వద్ద అప్రమత్త ంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కృష్ణరెడ్డి, ఆదిరెడ్డి, ఆది, మల్లి, సాయి, గంగాధర్, లక్ష్మణ, మాధవ, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన ఉగాది ఉత్సవాలు

## ఆకట్టుకున్న శ్రీకృష్ణ తులాభారం నాటిక

## ముఖ్యఅతిథిగా హాజరైన డిఆర్ఓ మలోల



కళాకారులను సన్మానిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి మలోల

అనం తపురం వైద్యం మార్చి 30 ప్రభాతవా ర్తశ్రీ భగవాన్ సత్య సాయి బాబా నాటకోత్సవ సమితి అధ్యక్షులు మైఖేల్ బాబు ఆధ్వర్యంలో స్థానిక కృష్ణ కళా మందిరంలో నిర్వహించిన ఉగా ది ఉత్సవాలు ఎంతగానో అలరించాయి ఈ కార్యక్రమానికి జిల్ల రెవెన్యూ అధికారి మాలోల ము ఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాకారుల ప్రద ర్శించిన కృష్ణ తులాభారం మగు వా మేలుకో నాటిక తోలుబొమ్మలాట ఆహు తులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం కళాకారులను ఘనంగా సన్మానించారు.

# మడకశిర పట్టణ పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రత్న

మడకశిర టౌన్ మార్చి 30 ప్రభాతవార్త, మడకశిర పట్టణ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ వి.రత్న ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ లోని లాకప్ , ఉమెన్ హెల్ప్ డెస్క్, రికార్డుల నిర్వహణ, లాకప్ గదులు పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సర్కిల్ పరిధిలోని శాంతిభద్రతల గురించి చర్చించారు. సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు స్టేషన్ రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. లాంగ్ పెండింగ్ ఉన్న కేసులను పరిశీలించారు..రాత్రి వేళల్లో బీట్ లు పెంచి పల్లెనిద్రలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ ముమ్మరం రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. మట్కా, పేకాట, గాంజా ,నాటసార తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని సూచించారు. . డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు జిల్లా ఎస్పీ వెంట డి.ఎస్.పి వెంకటేశ్వర్లు .సిఐ లు రాజ్ కుమార్ , అర్బన్ సీఐ ఖినాగేష్ బాబు సిబ్బంది ఉన్నారు.



పోలీస్ స్టేషన్ తనిఖీ చేస్తున్న సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న

# హిందూపురంలో సినీ తారల సందడి

హిందూపురం టౌన్ మార్చి 30 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఆదివారం హ్యాపీ మొబైల్స్ స్టోర్ ఓపెనింగ్ కు వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా హీరోయిన్ ఐశ్వర్య రాజేష్, బాల నటుడు నటుడు రేవంత్ (బుల్లి రాజు)లు హిందూ పురంలో సందడి చేశారు మొదట పట్టణంలోని నంది కూడలి వద్ద ఓ ఫంక్షన్ హాలులో విలేకరులతో మాట్లాడుతూ సినీ నటుడు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవ ర్గానికి హ్యాపీ మొబైల్ షోరూం ప్రారంభోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు హిందూపురం పట్టణంలో నూతనంగా ప్రారంభించిన 86వ హ్యాపీ మొబైల్ షోరూంలో మంచి ఆఫర్లు ఉన్నాయని వీటిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం బుల్లిరాజు మాట్లాడుతూ హ్యాపీ మొబైల్ స్టోర్ ఆఫర్లను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ సంక్రాం తికి వస్తున్నాం సినిమా డైలాగుతో అలరించాడు. సినీ నటులను చూసేందుకు జనం పెద్ద సంఖ్యలో వచ్చారు ఈ కార్యక్రమంలో హ్యాపీ మొబైల్ స్టోర్ ఎండి కృష్ణ పవన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోట సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.



మొబైల్ లాంచ్ చేస్తున్న సినీ నటులు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

# ఆవుకు శస్త్ర చికిత్స

## - పండుగ రోజు విధులు నిర్వర్తించిన పశువైద్యులు



చికిత్స అనంతరం ఆవుతో పశువైద్యులు

శింగనమల, మార్చి 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామానికి చెందిన తిమ్మల నర్స య్య అనే పాడి రైతు ఆవు ఆదివారం ఉదయం ఈనె లేక తీవ్ర ఇబ్బంది పడుతుంటే స్థానిక పశువైద్య సిబ్బంది దూడను బ యటికి తీయడానికి ప్రయ త్నించగా దూడ తల వెనక్కి తిరి గి బయటికి తీయడానికి వీలు కాకపోవడంతో శింగనమల పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ పద్మనాభంకు రెఫర్ చేశారు. ఆయన ఆధ్వర్యంలో పశువైద్య సిబ్బంది ఎలాంటి ఆపరేషన్ లేకుండానే దూడ తలను సరిదిద్ది, బతికిన దూడను బయటికి తీయడం జరిగింది. దూడ, తల్లి ఆవు రెండు క్షేమంగా ఉండటంతో పాడి రైతు తిమ్మల నర్సయ్య ఆనందం వ్యక్తం చేశారు. పండుగరోజైనా సమాచారం అందించిన వెంటనే ఆవుదూడ ప్రాణాలు కాపాడటానికి తమవంతు తోడ్పాటు అందించిన డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, తోటి సిబ్బందికి శింగనమల పశువైద్య సహాయ సంచా లకులు డా.పద్మ నాభం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిమల్ అస్బెండరీ అసిస్టెంట్ రాజశేఖర్, ప్రవీణ్, జమ్మన్నలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, దాతృత్వానికి మారుపేరు రంజాన్

## కమిషనర్ బాలస్వామి

అనంతపురం మార్చి 30 ప్రభాతవార్త

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ అని నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి పేర్కొన్నారు. నగరంలోని ముస్లిం సోదరీ సోదరిమణులకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసమంతా ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం కనిపించిందన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా విని బయటికి అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని, సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుందన్నారు. నగరంలోని ఈద్గాలు, మసీదుల్లో రంజాన్ పండుగ కోసం ప్రత్యేక ఏర్పాటు చేశామన్నారు. ముస్లిం సోదరులంతా సయయనంతో ప్రార్థనలు చేసి.. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని మైనార్టీ సోదరులకు కమిషనర్ సూచించారు



కమిషనర్ బాలస్వామి

# సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ రత్న



మృతి చెందిన బంధువులతో సమాచారం తెలుసుకుంటున్న ఎస్పి రత్న

మడకశిర టౌన్ మార్చి 30 ప్రభాతవార్త,

మడకశిర పట్టణంలో ఒకే కుటుంబంలో నలుగురు ఆత్మహత్య చేసుకొని మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పి వి, రత్న హుటాహుటిన ఆదివారం మడకశిర పట్టణం కు చేరుకున్నారు. పట్టణంలోని గాంధీ బజార్ లో వారు మృతి చెందిన గృహంతో పాటు, హాస్పిటల్లో మృతి చెందిన దేహాలను పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. మృతికి గల కారణాలను, కుటుంబ సభ్యులు , పోలీస్ అధికారుల ద్వారా ఆరాతీశారు. కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తు వేగవంతం చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. మృతి పై అన్ని కోణాలలో విచారణ చేపట్టామని , త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ,ఎస్పి రత్న,తెలిపారు. ఎస్పీ రత్న వెంట , పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు , ట్రైనీ డిఎస్పి ఉదయ పావని ,సిఐలు . అర్బన్ సీఐఖి నగేష్ బాబు ఖి రూరల్ సీఐ .రాజకుమార్ లు ఉన్నారు.

# ఎల్కెపిలో సందడిగా సాగిన ఉగాది సంబరాలు



కళాకారులను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం వైద్యం, మార్చి 30 ప్రభాతవార్త

ఉగాది పండుగను పురస్కరిం చుకొని లలిత కళా పరిషత్ లో ఆదివారం ఉగాది సంబరాల వేడుక సందడిగా సాగింది. లలి త కళ పరిషత్ అధ్యక్ష కార్య దర్శిలు గురు ప్రసాద్, గాజుల పద్మజ అధ్యక్షతన నిర్వహించిన ఉగాది సంబరాలకు పుర ప్రము ఖులు, కళాకారులు కవులు హాజరయ్యారు. తొలుత ప్రముఖ నాట్యాచార్యులు శ్రీమతి సంధ్య మూర్తి శిష్య బృందం చేసిన నాట్య ప్రదర్శన ఆహుతులని ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం గరుడాద్రి సురేష్ శర్మ పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కళా కారులకు ఉగాది పురస్కారాలను అందజేశారు.

# శ్రీ కళా పీఠం ఆధ్వర్యంలో ఉగాది కవిత ఉత్సవం

శ్రీ కళా పీఠం అధ్యక్షులు ఉమాదేవి ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని పాతూరులో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఉగాది కవితోత్సవం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వినిపించిన కవితలు ఎంతగానో ఆకట్టుకున్నాయి అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం సన్మాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో టీవీ రెడ్డి మధుర శ్రీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు

అగళి మార్చి 30 ప్రభాతవా ర్త అగళి మండలంలో ఉగాది పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు నూతన సంవత్స ర ఉగాదిని వేకువ జాము నుండే తలంటు స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించి దేవాలయాలకు పోయి పూజలు చేయించారు ఇంటి గడపలకు మామిడి వేపాకు తోరణాలతో అలంకరించారు ఓలిగలు కుడాలు వంటి తీపి వంటకాలను వండి భుజించారు వారి వారి ఇంటి దేవుళ్ళతోపాటు ఇష్ట దైవాలను ఘనంగా పూజించారు

# వైసిపి కార్యాలయంలో ఉగాది సంబరాలు



పూజలు నిర్వహిస్తున్న దీపికా వేణురెడ్డి దంపతులు



శుభాకాంక్షలు తెలుపుతున్న వైసీపీ నాయకులు

హిందూపురం మార్చి 30 ప్రభాతవార్త

తెలుగువారి నూతన సంవత్సర ఉగాది పర్వదినం పురస్కరించుకొని హిందూపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దీపిక వేణు రెడ్డి కార్యాలయంలో ఆదివారం కోలహాలంగా పండుగ సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా దీపికా వేణురెడ్డి దంపతులు సంప్రదాయ దుస్తులను ధరించి కార్యాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్చాలను అందించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.